నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం 03, జులై 2024 పేజీలు: 04



## గత ప్రభుత్వం గ్రామాలను పట్టించుకున్న పాపాన పోలేదు..

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పెద్దవంగర, (నేటి ఫోకస్ న్యూస్)-జూలై 2:

గత ప్రభుత్వం గ్రామాలను పట్టించుకున్న పాపాన పోలేదని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని ఉప్పరగూడెం, అవుతా పురం, ఎల్బీ తండ చిట్యాలలో నూతన గ్రామ పంచాయతీ భవనం, మిగతా 2లో..



## అధికారులు, నాయకుల కోసం కాదు..

# ప్రజల కోసం పనిచేయండి

- నిజాయతీగా పనిచేస్తే మీకు తోడుగా నేనుంటా..
- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-జూలై 2:

**మిర్యాలగూడ పట్టణంలో** చెత్తని సేకరించే మున్సిపల్ వాహనాలు సరి గా రావడం లేదు అని ప్రజల ఫిర్యా దుల మేరకు పట్టణంలోని మున్సిపల్ డంపింగ్ యార్డుని సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి. డంపింగ్ యార్డ్ నందు గల చెత్త సేకరించే వాహనాల రిజిస్టర్ ను పరిశీలించి వాహనాల వివరాలు ఎన్ని ట్రిప్పులు తీరుగుతున్నాయనే వివరాల్లో కూడా లుసుగులు ఉంటున్నాయి అని ఫిర్యాదుల వస్తున్నాయి. మిగతా 2లో..



# డబ్బులు పెట్టు.. ఎన్ని అంతస్తులైనా కట్టు..



- అక్రమ కట్టడాలకు కేరాఫ్‌గా మారిన ఉప్పల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకట్ రమణ
- అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

వివరాలు 02లో..



## గిరిజన సంక్షేమ శాఖ పనిచేస్తున్న డైలీ వైజ్ వర్కర్ల సమస్యలపై మంత్రి సీతక్కకు వినతి

వివరాలు 02లో..

## గిరిజన సంక్షేమ శాఖ పనిచేస్తున్న డైలీ వైజ్ వర్కర్ల సమస్యలపై సీతక్కకు వినతి

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)ం -ఆర్.భరత్ జులై 2:**

తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖలో డైలీవేజ్ వర్కర్ గా పనిచేస్తున్న వారి యొక్క సమస్యలపై తెలంగాణ పంచాయతీ రాజ్ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క కి కలిసి వారికున్న సమస్యలను అనగా గతంలో టైం స్కేల్ ఇవ్వమని కమిషనర్ కు ఆదేశాలు ఉన్నా కానీ దానిని ఇంప్లిమెంటేషన్ చేయడం లేదు. నల్లగొండ జిల్లాల్లో హైకోర్టుకు వెళ్లడంతో వారిలో కొంత మందికి టైం స్కేల్ ఇవ్వడం జరిగినది కావున అందరికీ టైం స్కేల్ ఇచ్చే విధంగా మరియు అర్హులైన వారికి క్రమబద్ధీకరించాలని మరియు చనిపోయిన డైలీ వేజ్ వర్కర్ల కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని, అదేవిధంగా సెలవులతో కూడిన 12నెలల జీతం ఇవ్వాలని కోరడం జరిగినది. మేము అనగా అందరము నీరు పేద గిరిజన హరిజనులు కులాలకు చెందిన వారము గత 30 సంవత్సరాల నుండి చాలీచాలని జీతాలతో గిరిజన ఆశ్రమ పాఠశాలలో మరియు హాస్టల్స్ కాలేజ్ హాస్టల్ లో పని చేస్తున్నాము అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖలో ఉన్నటువంటి అన్ని ఆశ్రమ పాఠశాలలో హాస్టల్స్ మరియు కాలేజి హాస్టల్ లో డైలీవెజ్ వర్కర్లే ఎక్కువగా ఉన్నారు మరియు మేము ఉదయము 6:00 నుండి సాయంత్రం 7:00 వరకు హాస్టల్ లోనే డ్యూటీలు చేస్తున్నాము సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారము 30 శాతం పిఆర్సి కలిపితే నెలకు 30 వేల రూపాయలు వస్తాయి కానీ మా యొక్క జీతాలు ఒక జిల్లాల్లో 10,000 ఇంకో జిల్లాల్లో 14000 ఇంకో జిల్లాల్లో 21000 గా హెచ్చుతగ్గులతో ఉన్నాయి కావున అందరికీ సమాన వేతనాలు వచ్చే విధంగా మరియు సుప్రీంకోర్టు సూచనల మేరకు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వవలసిందిగా కోరుచున్నారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్స్ మరియు ఆశ్రమ పాఠశాలలో కాలేజీ హాస్టల్స్ వర్కర్ యూనియన్ నాయకులు ఆర్ భరత్, ఏం గోపాల్, సురేందర్, జానకిరామ్, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులు పెట్టు.. ఎన్ని అంతస్తులైనా కట్టు

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

అక్రమ వసూళ్లకు పడుతున్న ఉప్పల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకటరమణ ఉప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో టౌన్ ప్లానింగ్ ఏసీపీగా పనిచేస్తున్న వెంకటరమణ పేద ప్రజలు ఇల్లు కట్టుకుంటే వారిని నాన ఇబ్బందులు పెడుతూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు పేద ప్రజలు 50 నుంచి 60 గజాలలో ఇల్లు కట్టుకుంటే వారిని బెదిరించి బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నాడు అదేవిధంగా 1000 నుండి 2000 గజాలలో ఇల్లు కట్టుకునే బడా వ్యాపారులకు నేతలకు మున్సిపల్ ఆఫీస్ నుండి ఎలాంటి పర్మిషన్ లేకుండా బహుళ అంతస్తులు కడుతున్న కొంత మంది అక్రమ కట్టడాలకు వత్తాసు పలుకుతూ ఉప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కి వచ్చే ప్రభుత్వం ఆదాయాని తన ఖాతాలో వేసుకుంటున్నాడు ఉప్పల్ భగయత్ లోని ఎలాంటి పర్మిషన్ లేకుండా బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారని నిర్మాణదారుల నుండి కాసులకు కక్కుర్తిపడి పడి అక్రమ నిర్మాణాలకు కేరాఫ్‌గా ఉప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకటరమణ వ్యవరిస్తుండని డబ్బులు పెట్టు ఎన్ని అంతస్తులైనా కట్టు అనే విధంగా ఏసీపీ వెంకటరమణ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మండిపడ్డారు ఈ సందర్భంగా అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందుకు గురికాకుండా చూడాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గంలో ఎక్కడ ఎలాంటి సమస్యలున్నా వెంటనే అధికారులు స్పందించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు, నాయకుల కోసం కాదు.. ప్రజల కోసం పనిచేయండి





(మొదటిపేజీ తరువాయి..)

ప్రతీ వాహనం రిడింగ్ ప్రతీ రోజు రిజిస్టర్ లో ఉంచాలి అని అక్కడి సిబ్బందికి సూచించారు. అనంతరం డంపింగ్ యార్డ్ అంతా తిరిగి చూసి అక్కడ పనులు సరిగా లేవని, మున్సిపల్ పారిశుధ్య కార్మికుల ఇన్చార్జి కి కాల్ చేసి కచ్చితంగా డంపింగ్ యార్డ్ సందర్శించి వాహనాల వివరాలు, ఇక్కడ పరిసరాలు ఎలా ఉన్నాయి అని ఎప్పటికీ అప్పుడు పరిశీలించాలి అని కోరారు. అనంతరం వాహనాల డ్రైవర్స్ తో మాట్లాడుతూ మీరు చేసే ఉద్యోగం నాయకుల కోసమో, ఎమ్మెల్యే కోసమో, ఇంకో నాయకుడి కోసమే కాకుండా మీ కోసం, ప్రజల కోసం పని చేయండి. నిజాయతీగా పని చేస్తే మీకు తోడుగా నేను ఉంటాను. మీ సమస్యలు ఎన్ని ఉన్న పరిష్కరిస్తా అందరం కలసి పట్టణాన్ని, నియోజకవర్గాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందాం అన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కి కాల్ చేసి డంపింగ్ యార్డ్ లోకి వాహనాలు వెళ్ళే దారి సరిగా లేదు కావున వెంటనే సాయంత్రం వరకు మున్సిపల్ డోజెర్స్ తో చెత్తని ఒక దగ్గరకి చేసి వాహనాలు నడిచే విధంగా దారి ని చేయాలి అని సూచించారు. మిర్యాలగూడ పట్టణం ఉత్తమ పారిశుధ్య పట్టణంగా తీర్చి దిద్దాలని నేను ప్రయత్నం చేస్తున్నాను దానికి అధికారులు, కార్మికులు, ప్రజలు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు.

## గత ప్రభుత్వం గ్రామాలను పట్టించుకున్న పాపాన పోలేదు

(మొదటిపేజీ తరువాయి..)

గ్రంధాలయంను ప్రారంభం చేసి మొక్కలను నాటారు. అనంతరం గ్రామాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉదేశ్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం గ్రామాలను పట్టించుకున్న పాపాన పోలేదని, ప్రజల సమస్యలను సాధ్యమైన రీతిలో పరిష్కరం చెయ్యాలనే ఉదేశ్యంతో గ్రామాలలో తిరుగుతూ వారి సమస్యలు విని పరిష్కరిస్తానన్నారు. అనంతరం సంబంధిత మండల అధికారులతో కలిసి పలు సమస్యలు తెలుసుకొని అక్కడే ఉన్న అధికారులతో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎర్ర సబితవెంకన్న, జడ్పిటీసి శ్రీరామ్ జ్యోతిర్మయి సుదీర్ బాబు,వైస్ ఎంపిపి కల్పనరాజు యాదవ్, తహసీల్దార్ మహేందర్, ఎంపిడిఓ వేణుమాధవ్, ఏఈ లు దయాకర్, యాకుబ్ పాషా, మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్,ఎంపీటీసీలు విజయసోమన్న, సోజన్య, ఉపాధ్యక్షులు రంగు మురళి నాయకులు వెంకన్న నాయక్, దుంపల శ్యామ్, వేముల వెంకన్న, వేణు, సతీష్, దుంపల ఉప్పలయ్య రామానుజం దుంపల అశోక్ ఓరిగంటి ఉప్పలయ్య తదితరులు, పాల్గొన్నారు.





## ఏడుపాయల వన దుర్గమ్మకు మల్లెపూలతో ప్రత్యేక అలంకరణ

**మెదక్ ప్రతినిధి దయానంద రెడ్డి, (నేటి ఫోకస్ న్యూస్)-జులై 2:**

మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సాన్ పల్లి గ్రామ శివారులో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్ర మైన శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయం వద్ద మంగళవారం రోజు వన దుర్గ మాత ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. మల్లెపూలతో అమ్మవారికి ఆలయ అర్చకులు పార్థివ శర్మ మల్లెపూలతో ప్రత్యేక అలంకరణ చేయడంతో పాటు భక్తులకు దర్శనం ఇచ్చే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు పార్థివ శర్మ మాట్లాడుతూ.. మంజీరా నది ఒడ్డున వెలిసిన శ్రీ ఏడుపాయల వనదుర్గా మాత అమ్మవారిని దర్శించుకొని పూజలు చేయడంవల్ల సకల సౌభాగ్యాలు కలుగుతాయని, సంతానం లేని వారికి సంతానం కలుగుతుందని,అమ్మవారి కృప అందరిపై ఉంటుందని అన్నారు. ఏడుపాయల వన దుర్గ భవాని మాత ప్రత్యేక అలంకరణలో దర్శనం ఇవ్వడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దుర్గమ్మను దర్శించుకున్నారు.





## మంత్రివర్గ విస్తరణలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలి

- బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జూలై 02:**
త్వరలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మం త్రివర్గ విస్తరణలో బీసీలకు సముచిత స్థానం కల్పిం చాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ యువ జన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లా డుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీసీలకు అన్యా యం జరుగుతుందని ప్రత్యేక రాష్ట్రం తోటే బీసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారని అన్నాడు. పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి ప్రాణత్యాగాలు చేసి ప్రత్యేక రా ష్ట్రం ఏర్పాటు చేసుకున్నాక ఏర్పడ్డ ప్రభుత్వంలో బీసీల కు జనాభా ప్రకారం రాజకీయ పదవులు దక్కలేదన్నా రు. అంతేకాకుండా స్థానిక సంస్థలలో బీసీల రిజర్వే షన్లు తగ్గించి బీ.సీ లను చిన్న చూపు చూసిన ఆనాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ అధికారం స్థాపించాలన్న కీలకమైన ఓటు బ్యాం కు బీసీలే అన్నారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ నూతన మంత్రివర్గ విస్తరణ ఉంటుంది కాబట్టి ఈ మంత్రి వర్గ విస్తరణలో బీ.సీ లకు పెద్దపీట వేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకోవడమే కాకుండా వారికి రాజకీయ రంగంలో సముచిత స్థానం కల్పించిన రోజే బీసీల పక్షపాతిగా ప్రభుత్వాలు ఉంటా యన్నారు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేసి బీ.సీ లకు సముచిత స్థానం కల్పించి బీ.సీ పక్షపాతిగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్లపూడి శ్రీనివాస్, చిలకల మురళి యాదవ్, సిద్ధం రాజు, నరేష్, గంగాధర్, హరి, ఉపేందర్ పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధే లక్ష్యం

- కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, బోడుప్పల్:**
ఐఐసిటీ కాలనీలో నూతన వీధి దీపాలు అమర్చ డం జరిగిందని, భీమిరెడ్డి నగర్ కాలనీలోని వీధిదీ పాల పునరుద్ధరణ పనులు పర్యవేక్షించిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి త్వరలోనే పనులు పూర్తి చేయాల ని వచ్చే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని డివిజన్‌లో ఉన్న అన్ని సమస్యలను పూర్తి చేయడం జరుగుతుం దని ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.









# గోశాలలో ఆవులపై కత్తిపోట్లు

- పొడిచిన వారిని కఠినంగా శిక్షించాలి
- నోరులేని మూగజీవాలపై అగంతకులు దాడి
- పోలీస్ స్టేషన్‌లో ఇన్స్పెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జులై 02:**
కంటోన్మెంట్ నియోజకవర్గం 5వ వార్డు కాకా గూడలోని ఆంజనేయ స్వామి గుడి ప్రాంగణంలో గోశాలలో దారుణం చోటు చేసుకుంది. గుడికి సంబంధించిన నాలుగు గోవులను గుర్తు తెలియని అగంతకులు దారుణంగా కత్తిపోట్లకు గురి చేశారు. సంఘటన తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు శ్రీ గణేష్ ఘటన స్థలానికి వెళ్లి విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి నేరుగా కారానా పోలీస్ స్టేషన్కు వెళ్లి ఇన్స్పెక్టర్ రామకృష్ణతో మాట్లాడుతూ నోరులేని మూగజీవాలపై ఇంతటి దారుణానికి పని కట్టిన ఎంతటి వారినైనా సరే వదిలిపెట్టకుండా చట్టపరంగా శిక్షించాలని కోరారు. ఇప్పటివరకు ఎప్పుడు కూడా ఇలాంటి దారుణం జరగలేదని, కావాలనే మతకలహాలు సృష్టించడానికి ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారని, ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి, నిందితులను కఠిన శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎంతవరకైనా వెళతామని, ప్రభుత్వం స్పందించే వరకు పోరాడటం చేస్తామని, కాలనీవాసులు, కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సమస్యలు పరిష్కరించినందుకు ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు ధన్యవాదాలు

## – కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సంద్రపాటి నాగరాజు



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జులై 02:**
కంటోన్మెంట్ నియోజకవర్గ రెండవ వార్డ్ అన్న నగర్ లో వివిధ సమస్యలు ఉన్నాయని, ఎమ్మెల్యే శ్రీ గణేష్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, రెండో వార్డ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంద్రపాటి నాగరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... రెండవ వార్డు అన్న నగర్ లో బోర్వెల్ పైప్ లైన్ పగిలిపోవడంతో రోడ్డుపైకి నీరు వస్తుందని, కొన్ని ప్రాంతాలలో వీధి దీపాలు లేవని తెలిపిన వెంటనే, స్పందించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్ సంబంధిత వాటర్ వర్క్స్ ఏఈ శశాంక్, విద్యుత్ శాఖ అధికారు లకు తెలుపగా, వాటర్ లీకేజీ చేయించినందుకు, వీధిదీపాలు వేయించినందుకు స్థానిక బస్తీ వాసులు ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమాలలో ముత్యాల ధర్మేంద్ర, బిల్ల మహేందర్, గోన వరప్రసాద్, పండు, అజయ్ కుమార్, సూరి, చిన్న, నాగరాజు గౌడ్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సీతక్క మా ప్రాంతానికి రావడం అదృష్టంగా భావిస్తున్నాం

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్) -చారకొండ వెంకటేష్ జులై 2:**
మంత్రి సీతక్క నల్లమల్ల ప్రాంతానికి రెండోసారి రావడం పట్ల మాకు ఎంతో సంతోషంగా ఉందని అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తన చిన్ననాటి రాజకీయం నుండి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతూ నేడు మంత్రి పదవి లో మా ప్రాంతానికి వచ్చి మా సమస్యలపై మాట్లాడుతున్నందుకు మా సంతోషంగా ఉందాని పలువురు వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపి పూల బొక్కేనతో ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కృష్ణ కు సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నిరుద్యోగుల సమస్యలపై ఎమ్మార్వోకి బీజేవైఎం వినతి

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) -జులై 02 :**

బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మండలంలోని ఎమ్మార్వో లకి నిరుద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందజేయడం జరిగింది. మిర్యాలగూడ నియోజకవర్గం లోని నాలుగు మండలాల ఎమ్మార్వోలకి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీ.జే.వై.ఎం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల అజయ్ మాట్లాడుతూ నీళ్ళు-నిధులు-నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారనేది జగమెరిగిన సత్యం. గత బి.ఆర్.యస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంతంతో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుంది. ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున బీ.జే.వై.ఎం గత కొన్ని సంవత్సరాలుగా



పోరాటాలు చేస్తూనే ఉంది. అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తుంది. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది. కావున మీరైనా ఈ నిరుద్యోగ సమస్యలను జిల్లా కలెక్టర్ వద్దకు తీసుకెళ్ళమని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేస్తున్నాం.

**బీజేవైఎం రాష్ట్ర శాఖ నిరుద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న ప్రధాన అంశాలు**

**1. గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలి.**

**2. గ్రూప్-2, గ్రూప్ - 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి.**

**3. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి. ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను నిలిపివేసి నూతన తేదీ లను ప్రకటించాలి.**

**4. అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33% రిజర్వేషన్ కేటాయించాలి.**

**5. పోలీసు కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జి.ఓ. నంబర్ 46 ను వెంటనే రద్దు చేయాలి.**

**6. జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలి.**

ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిలుకూరి శ్యామ్, బీజేవైఎం జిల్లా నాయకులు శ్రీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి నవీన్, శంకర్, పట్టణ కార్యదర్శి అక్షయ్ కుమార్, బీ.జే.వై.ఎం మండల నాయకులు బిక్షపతి, రాంబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# డాక్టర్స్ సేవలు వెలకట్టలేనిది

- కరోనా విపత్కర సమయంలో వి.ఆర్ హాస్పిటల్ డాక్టర్ల సేవలు మరువలేనివి
- బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన్న ప్రతాప్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జులై 02:**

కరోనా విపత్కర సమయంలో డాక్టర్లు సేవలు మరువలేనివని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. మంగళవారం నాడు కంటోన్మెంట్ నియోజకవర్గం ఒకటోవ వార్డు బోయిన్ పల్లిలోని జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, వి.ఆర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో మంగళవారం బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ఆసుపత్రి ఎం.డి నంద కిషోర్, డాక్టర్ లతో కలిసి కేక్ కట్ చెసి, డాక్టర్స్ లను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్యుల సేవలు వెలకట్టలేని ఆయన కొనియాడారు. కరోనా సమయంలో వీ.ఆర్ హాస్పిటల్ సిబ్బంది ఎంతో సేవ చేశారని మరోసారి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్ హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.




# గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి జిల్లా కార్యాలయాన్ని మన్ననూర్ ఏర్పాటు చేయాలని వినతి

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ జూలై 2:**

నాగర్ కర్నూలు జిల్లాకు సంబంధించిన గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అభివృద్ధి కార్యాలయము గతంలో నాగర్ కర్నూలు జిల్లా మన్ననూరులో ఉన్నది అది అందరికీ అందుబాటులో ఉండాలని ఉద్దేశముతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఉన్నప్పుడే గత అధికారులు ఆదివాసి గిరిజనులు బంజారాలో ఎరుకలకు వారి రవాణా సౌకర్యాలు మరియు ఇతర అవసరాలకు ఇబ్బంది పడుతున్నారనే ఉద్దేశముతో మన్నానుర్ గ్రామములోనే అందరికీ అందుబాటులో ఉంటదనే ఉద్దేశంతో గత కాంగ్రెస్ ప్రభుత్వము గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి (మాడ )కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. కానీ గత మూడు నాలుగు సంవత్సరాల క్రితం ఈ కార్యాలయాన్ని నాగర్ కర్నూలు జిల్లా హెడ్ క్వార్టర్ కు తరలించడం జరిగినది.కావున ఆదివాసి చెంచులు మరియు నీరు పేద గిరిజన బంజరులు వారికి సమస్యల కోసం గిరిజన సంక్షేమ శాఖ అధికారులను కలవడానికి ఇబ్బందిగా ఆదివాసి గిరిజన జాతికి చెందిన పంచాయతీరాజ్ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శీతక్క గారికి గిరిజన నాయకులు కలిసి అక్రమంగా తరలించిన గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాన్ని మళ్లీ మననూరు గ్రామానికి తరలించి గిరిజనులకు అందుబాటులో ఉండే విధంగా వీలు కల్పించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం తాలూకా అధ్యక్షులు లోక్య నాయక్, కోశాధికారి నాగనాయక్, భరత్, సంపత్ కుమార్, నరసింహా నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్, కళాశాల ఏర్పాటుకు మంత్రి సీతక్కకి వినతి

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)ం -ఆర్.భరత్ :**



అచ్చంపేట పర్యటనలో భాగం గా పంచాయతీ రాజ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క కు కలిసి అచ్చంపేట నియోజకవర్గంలో ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ మరియు కాలేజ్ మంజూరు చేయాలని గిరిజన యువజన సేవా సంఘం తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజక వర్గం పూర్తిగా వెనుకబడిన ప్రాంతం ఇక్కడ గిరిజన తండాలు, ఆదివాసి గుడాలు పల్లెలు ఎక్కువ ఉన్నాయి ఇక్కడ పూర్తిగా నిరుపేదలు నివసిస్తున్నారు, మరియు ఉన్నత విద్యకు చదవాల్సి వస్తే ప్రైవేటు కళాశాలకు లేదా ప్రైవేటు పాఠశాలకు వెళ్లవలసి వస్తుంది కానీ ఇతర ట్రైబల్ వెల్ఫేర్ కు సంబంధించిన గురుకులాలు నాగర్ కర్నూల్ జిల్లాలో లేవు అదేవిధంగా నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్నటువంటి రెండు ట్రైబల్స్ గురుకులాలు పి టీ జి సంబంధించిన ఉన్నాయి కావున ఇక్కడ అత్యధిక సంఖ్యలో గిరిజనులు ఉన్నారు కావున మాపై దయవుంచి ట్రైబల్ గురుకులాలు మరియు పాఠశాలలు ఏర్పాటు చేయవలసిందిగా కోరుచున్నాము. మరియు నిరుపేద విద్యార్థులకు వసతులు లేక చదువును మద్యలో మానివేసి ఇతర వ్యాపారాలు చేసుకుంటూ విద్యకు దూరం అవుతున్నారు కాబట్టి మా ప్రాంతం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని మినిస్టర్ గారికి కోరడం జరిగింది,కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం యూత్ అధ్యక్షులు నరసింహ నాయక్, గిరిజన సేవా సంఘం యూత్ ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్, వర్కింగ్ అధ్యక్షులు జాను నాయక్, కార్యదర్శి మత్రు నాయక్, రమేష్ నాయక్, రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# 2వ వార్డులో రూ.40 లక్షలతో డ్రైనేజి పైప్ లైన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జులై 02:**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. బస్తి బాటలో భాగంగానే మంగళవారం కంటోన్మెంట్ 2వ వార్డు పరిధిలోని ఇందిరమ్మ నగర్ పెద్దగల్లీలో 40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన డ్రైనేజి పైప్ లైన్ను నామినేటెడ్ బోర్డు మెంబర్ రామకృష్ణ, 2వ వార్డు కాంగ్రెస్ సీనియర్ నాయకులు శాంసన్ రాజుతో కలిసి, ఎమ్మెల్యే శ్రీ గణేష్ పైప్ లైన్ పనులను ప్రారంభించారు. అనంతరం కాలనీ వాసులతో శ్రీ గణేష్ మాట్లాడుతూ... వార్డులో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పైప్ లైన్ లేకపోవడంతో గతంలో తాము డ్రైనేజి సమస్యలతో ఎన్నో ఇబ్బందులు పడ్డామని, పైప్ లైన్ నిర్మాణంతో సంతోషంగా ఉందని కాలనీ ప్రజలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, నర్సింగ్ రావ్, యాదగిరి, యాదగిరి, మురళి, నాగరాజు, మంగళ నగేష్, గౌస్ భాయ్, యాదవ్ నగేష్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.